క్లుప్తంగా

డయాలసిస్ సెంటర్ ఏర్పాటు పనుల పరిశీలన

భువనగిరి : పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో ఏర్పాటు చేస్తున్న డయాలసిస్ సెంటర్ పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు పరిశీలించారు. నిర్మాణ పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకవచ్చే విధంగా చర్య తీసుకోవాలన్నారు. ఆయన వెంట డీసీహెచ్ఎస్ చిన్ననాయక్ తదితరులు పాల్గొన్నారు.

13న ముగ్గుల పోటీలు

ఆలేరురూరల్ : సంక్రాతి పండుగను పురస్కరించుకుని ఈ నెల 13న సూర్యోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు మాదాని జోసఫ్, కార్యదర్శి పూల శ్రావణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముగ్గుల పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

క్రీడా సామగ్రి అందజేత



క్రీడా సామగ్రి పంపిణీ చేస్తున్న నాయకులు

గుండాల : మండలంలోని సీతారాంపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకుడు మొగిలిపాక రవి సోమవారం క్రీడా సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు అట్ల రంజిత్‌రెడ్డి, సోమయ్య, వేణు, యువకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

చౌటుప్పల్ : బీసీలకు 52శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సంతకాల సేకరణను కార్యక్రమాన్ని నిర్వహించారు. జనాభా ప్రకారంగా బీసీ జనగణన నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అందోజు శంకరాచారి, తగరం సుభాష్‌చంద్రబోస్, కత్తుల ప రమేష్, నరసింహ, బలికె నర్సింహ, కత్తుల నర్సింహ, ఊదరి రమేష్, నాగేష్, ఈసం పరమేష్, సుక్క ప్రమీల, రాములు, మస్కు ఉదయ్‌కిరణ్, రవి తదితరులు ఉన్నారు.

పంట రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలి

రామన్నపేట : పంట రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి అన్నారు. సోమవారం రామన్నపేటలో జరిగిన రైతు సంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో బోయిని ఆనంద్, కల్లూరి నాగేష్, దోమలపల్లి నర్సింహ, కరెకంటి మల్లయ్య, బొడిగె మల్ల య్య, వేముల సైదులు, ఎండీ రశీద్, తాళ్లపల్లి జితేందర్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరుబాట నిర్వహిస్తాం

చౌటుప్పల్ : ప్రజా సమస్యలపై పోరుబాట నిర్వహిస్తామని జనసేన పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ గోకుల రవీందర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు పర్నె శివారెడ్డి, లింగస్వామి, శ్రీశైలం, మురళి, సుల్తాన్ రాజు, లింగస్వామి, బ్రాహ్మణచారి, దుర్గాప్రసాద్, వెంకటేష్ పాల్గొన్నారు.

లక్కారంలో రక్తదాన శిబిరం

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో సోమవారం గుండెబోయిన ఐలయ్యఅనసూయ సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గుండెబోయిన రమేష్, ప్రసాద్, లక్ష్మీకిరణ్, పాష, అయోధ్య, మల్లేష్, శివప్రసాద్, వెంకట్‌రెడ్డి, నల్ల లింగయ్య, నర్సింహ, గిరి తదితరులు పాల్గొన్నారు.

సాగు వివరాల నమోదు

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామంలో సాగు చేసిన పంటల వివరాలను మండల వ్యవసాయ విస్తరణ అధికారి జినుకల సైదులు సోమవారం ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఆయన వెంట పలువురు రైతులు తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

వలిగొండ : మండలంలోని సుంకిశాల గ్రామానికి చెందిన గాడిపెల్లి శేఖర్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.28వేల చెక్కును సోమవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పైళ్ల ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

భువనగిరి : నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను సంరక్షించాలని ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవాంర మండలంలోని చందుపట్ల, కేసారం, రామచంద్రపురం, తుక్కాపురం గ్రామాల్లోని నర్సరీలను , తెలంగాణ క్రీడా ప్రాంగణాలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారం సమయానికి మొక్కలను సిద్ధం చేయాలన్నారు. ఆయన వెంట ఆయా గ్రామాల నర్సరీల నిర్వహకులు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

పశు వైద్య భవనానికి నిధులొచ్చాయ్!

- అసంపూర్తిగా నిలిచిన పనులకు రూ.10లక్షలు మంజూరు
- పూర్తయిన టెండర్ ప్రక్రియ
- అందుబాటులోకి వస్తే రైతులకు తీరనున్న ఇబ్బందులు



అసంపూర్తిగా ఉన్న పశు వైద్యశాల భవనం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో నిధుల కొరతతో ఏడాది కాలంగా నిలిచిన ప్రాంతీయ పశు వైద్యశాల భవన నిర్మాణ పనులకు రూ.10 లక్షల అదనపు నిధులు మంజూరయ్యాయి. మండల కేంద్రంలో ప్రాంతీయ పశు వైద్యశాల భవనాన్ని నిర్మించేందుకు 2019లో అప్పటి కలెక్టర్ అనితారామచంద్రన్ కృషియల్ బ్యాలెన్స్ ఫండ్ నిధుల నుంచి రూ.16.80 లక్షలు మంజూరు చేశారు. దీంతో పశువుల అంగడీలోని 8 గుంటల ఖాళీ స్థలంలో పశు వైద్యశాల నిర్మాణానికి 2020లో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు శంకుస్థాపన చేశారు. కాగా నిధుల కొరతతో పశువైద్యశాల భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి.

రూ.10లక్షల అదనపు నిధులు

నిలిచిన పశు వైద్యశాల భవన నిర్మాణ పనులు పూర్తి చేయించాలని స్థానిక నాయకులు, అధికారులు ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్‌ను కోరారు. దీంతో స్పందించిన ఆయన స్పెషల్ డెవలప్‌మెంట్ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేయించారు. దీంతో నిలిచిన పనుల కోసం టెండర్ ప్రక్రియను మున్సిపల్ శాఖ అధికారులు పూర్తి చేశారు.

అదనపు నిధులతో చేపట్టనున్న పనులు

పశువైద్యశాల భవనానికి సిమెంటు, ప్లాస్టింగ్‌తో పాటు షెడ్లు, శానిటైజేషన్, కాంపౌండ్ వాల్, ఫ్లోరింగ్, ఎలక్ట్రిషియన్, డోర్స్, కిటికీలు, పెయింటింగ్ తదితర పనులను చేయనున్నారు. ప్రాంతీయ, పశు వైద్యశాల పరిధిలో మోత్కూరు, ఆత్మకూరు (ఎం), గుండాల, అడ్డగూడూరు మండలాల పశు వైద్యశాలలు ఈ కేంద్రం పరిధిలోకి వస్తాయి.

మెరుగైన సేవలు అందుతాయి



నూతనంగా నిర్మిస్తున్న ప్రాంతీయ పశు వైద్యశాల పూర్తయితే రైతులకు మెరుగైన సేవలు అందనున్నాయి. పశువులకు చికిత్సతో పాటు ఆపరేషన్లు చేసే అవకాశం ఉంటుంది.

–ఎస్.మోతిలాల్‌నాయక్, ఏడీ, వెటర్నరీ, మోత్కూరు

ఇబ్బందులు తొలగిపోతాయి



నిలిచిన పశు వైద్యశాల భవన నిర్మాణ పనులకు అదనపు నిధులు కేటాయించడం సంతోషంగా ఉంది. పశువైద్యశాలు అందుబాటులోకి వస్తే రైతులకు ఇబ్బందులు తొలగి పోతాయి.

– మందడి అంజిరెడ్డి, రైతు, రాజన్నగూడెం

భక్తిభావాన్ని అలవర్చుకోవాలి

- ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



ఆలయంలో పూజలు చేస్తున్న ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

రామన్నపేట : ప్రతిఒక్కరూ భక్తిభావాన్ని అలవర్చుకోవాలని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలోగ ల అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిట్యాల మున్సిపల్ కౌన్సిలర్ గోదుమగడ్డ పద్మాజలేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అయ్యప్ప ఆలయ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానన్నారు. ఆయనవెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దైద రవీందర్, మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, ఎంపీటీసీ వనం హర్షినిచంద్రశేఖర్, మందడి శ్రీనివాస్‌రెడ్డి, గార్లపాటి రవీందర్‌రెడ్డి, పున్న రమేష్, మిర్యాల మల్లేశం, గుర్జాల అంజిరెడ్డి, బండ లింగస్వామి, బాసాని రాజు, బత్తుల నవీన్‌కుమార్, సింగనబోయిన జంగయ్య, రమేష్, కిషోర్, దశరథ, మహేష్ , గురుస్వాములు కృష్ణ, గోపాల్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బొమ్మలరామారం : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ మండల అధ్యక్షుడు జగ్గర్ల ఆనంద్ గౌడ్ అన్నారు. మండలంలోని మైలారం గ్రామంలో సోమవారం జరిగిన గ్రామ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామ నూతన బూత్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దీరావత్ గణేష్, ఉపాధ్యక్షులుగా దీరావత్ గోపాల్, దీరావత్ నరేష్, నవీన్, మహిపాల్, ప్రధాన కార్యదర్శిగా రామవత్ శేఖర్, కార్యదర్శులుగా రామావత్ సురేందర్, దీరావత్ సాయి, నర్సింహ, బాలాజీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన పలువురు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు వేముల నరేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆరే కుమార్, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ నిమ్మల రమేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తా

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



చిమిర్యాలలో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గుజ్జ గ్రామంలో రూ. 65 లక్షలు, మల్లారెడ్డిగూడెంలో రూ. 35 లక్షలు, అల్లందేవిచెర్వులో రూ. 35 లక్షలు, కోతులాపురంలో రూ.35లక్షలు, గుడిమల్కాపురంలో రూ.50లక్షలు, మహ్మదాబాద్‌లో రూ.25లక్షలు, చిమిర్యాలలో రూ.60లక్షలు, కంకణాలగూడెంలో రూ.55లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డులు, డ్రైయినేజీ పనులతో పాటు అల్లందేవిచెర్వు గ్రామాంలో రూ.20లక్షలతో నూతన గ్రామా పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. శేరిగూడెం, కంకణాలగూడెంలో వాటర్‌ప్లాంట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నాలుగేళ్లుగా అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. త్వరలో రూ.300 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, పీఏసీఎస్ చైర్మన్ జక్కడి జంగారెడ్డి, గుత్తా ప్రేమ్‌చందర్‌రెడ్డి, సర్పంచ్‌లు దోనూరి జైపాల్‌రెడ్డి, కత్తుల లక్ష్మయ్య, దోనూరి శ్రావణి, కొండ పద్మ, యాదవరెడ్డి, శైలజ, తెలంగాణ భిక్షం, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు శ్రీరామ రక్ష



పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు శ్రీరామ రక్ష అని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు సోమవారం నార్కట్‌పల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని సంక్షేమపథకాలను అమలు చేస్తున్న ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. పార్టీలో చేరినవారిలో మంగలపల్లి నర్సిరెడ్డి, రేగులగడ్డ ఈదయ్య, బీమగాని సాలయ్య, బీమగాని వెంకటేష్, మారోజు రామన్, నాలిక నర్సింహ, వెంకన్న, శ్రీను, మద్దెగల్ల వెంకన్న, దాసరి శ్రవన్, మేకల సాయి, నీల మల్లేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పు ప్రకాష్, మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య, యూత్‌విభాగం మండలఅధ్యక్షుడు బత్తుల వెంకటేశం, ఉపసర్పంచ్ బత్తిని మహేష్, బద్దుల రమేష్, కోయగూరి వెంకన్న, వీరస్వామి, అనంతచారి. సత్యనారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వలిగొండ : వలిగొండ పట్టణ అభివృద్ధికి రూ.5కోట్లు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ టీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. అనంతరం వలిగొండకు చెందిన బుంగమట్ల రాములుకు రూ. 60 వేలు,అబ్దుల్ పాతిమా కు రూ. 60 వేలు, వెంకన్న కు రూ.60వేలు, అవినాష్ కు రూ. 36 వేలు,క్లెం నర్సింహ కు రూ. 32 వేలు, వినయ్ రూ.29 వేల చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎమ్మె లింగస్వామి, పల్సం రమేష్, గంగధారి రాములు, కొండూరి వెంకటేశం, ఐయిటిపాముల సత్యనారాయణ, పల్సం రాజు, ఎమ్మె లక్ష్మయ్య, పబ్బు స్వామి, ఈతాప నర్సింహ, సోమనబోయిన సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



కళాశాల ఆవరణలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

భువనగిరి : పట్టణంలోని శ్రీ నవభారత్ డిగ్రీ కళాశాలలో సోమవారం సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రభాకర్, కరస్పాండెంట్ సుభాష్‌రెడ్డి,చైర్మన్ సుకుమార్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నర్సింహ్మారెడ్డి, అధ్యాపకులు రమేష్, నరేష్, పద్మ, శ్రీదేవి, మానస, రమ్య పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో టీఎస్‌యూటీఎఫ్ 5వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి దర్శనం వెంకన్న, జూకంటి కరుణాకర్, సోమయ్య, అరవిందరాయు డు, శ్రీధర్‌రావు, హరిత హరియట్, సునీత, పాండురంగం పాల్గొన్నారు.

మోత్కూరు : ఈ నెల 13, 14 తేదీలలో రంగారెడ్డి జిల్లా మన్నెగూడలో జరుగనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 5వ మహా సభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటాచారి పిలుపునిచ్చారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని సంఘం ప్రాంతీయ కార్యాలయంలో మహా సభల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సత్తయ్య, సోమేశ్వర్, ఉప్పలయ్య, శ్రీనివాస్, సుబ్రహ్మణ్యశర్మ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చౌటుప్పల్ : ఆలిండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర ప్యాకెట్ క్యాలెండర్‌లను సోమవారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో ఆ సంఘం అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు తడక మోహన్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు భిక్షపతి, రమేష్, నర్సింహ, శ్రీకాంత్, నాగరాజు, చేతన్‌కుమార్, శంకర్, జంగయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

రాజాపేట : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ప్రధానోపాధ్యాయుడు బూర్గు మహేందర్ రెడ్డి, ఆ సంఘం జిల్లా బాధ్యుడు పెసరు లింగారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుగ్గారెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యనంద్, నాయకులు దుడుకు జానయ్య, తమ్మలి శ్రీహరి, లక్ష్మయ్య, నాందేవ్, మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలి



యాదగిరిగుట్ట : క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న గొంగిడి మహేందర్‌రెడ్డి



వలిగొండ : బహుమతులు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల, డీసీసీ అధ్యక్షుడు కుంభం



అడ్డగూడూరు : క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ దర్శనాల అంజయ్య

యాదగిరిగుట్ట: క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వంగపల్లిలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రేపాక స్వామి, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు ఎండీ అజ్జు, అచ్చిన కృష్ణస్వామి, రాజీవ్, బొట్టు రాజు, చంద్రగాని జహంగీర్, సీస శేఖర్, రాణాప్రతాప్, అశోక్, కానుగు దశరథ, గోపి, రాజు, నాగరాజు, నరేష్ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి : ఎమ్మెల్యే

వలిగొండ : యువత క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఎఫ్ ఎస్‌సీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడోత్సవాలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించాలన్నారు. అనంతరం డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్‌తో కలిసి గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, సర్పంచ్ బొల్లా లలితా శ్రీనివాస్, ఎంపీటీసీలు పలుసం రమేష్, పల్లెర్ల భాగ్యమ్మ రాజు, ఉపసర్పంచ్ మైసోళ్ల మత్స్యగిరి,కంకల కిష్టయ్య పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

అడ్డగూడూరు : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఎంపీపీ దర్శనాల అంజయ్య అన్నారు. ఎస్వీఆర్ యూత్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను సోమవారం ప్రారభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య, ఆరాధ్య ఫౌండేష్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజు, కడియం సోమన్న, జనార్దన్‌రెడ్డి, శోభన్‌బాబు, బాబుమహాజన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రీడా పోటీలు

భువనగిరి : మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో నెహ్రూ యువ కేంద్రం సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్, స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలు సోమవారం ముగిశాయి. క్రీడా పోటీల్లో గెలుపొంది న వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బోమ్మారపు సురేష్, క్లబ్ డైరెక్టర్ ర్యాకల శ్రీనివాస్, గడ్డం జ్ఞాన ప్రకాష్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకటేష్, ఉపసర్పంచ్ సంతోష పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మాట్లాడుతున్న ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎనేబుల్ ఇండియా(బెంగుళూరు) సంస్థ సౌజన్యంతో గ్రీన్‌లైఫ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు స్వయం ఉపాధి, వ్యాపార రంగాల అభివృద్ధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు 5శాతం రిజర్వేషన్ అమలు చేస్తుందని, దళితబంధులో దివ్యాంగులు తమ పేరును నమోదు చేసుకుని ఆర్థిక పరిపుష్టిని సాధించాలన్నారు. అనంతరం ఎనేబుల్ ఇండియా ప్రతినిధి మల్లికార్జున్, గ్రీన్‌లైఫ్ వ్యవస్థాపకుడు వాసుదేవరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత దివ్యాంగులకు స్వయం ఉపాధి, వ్యాపార రంగాల్లో రాణించే విధంగా 10 రోజుల పాటు ఉచిత శిక్షణ అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, ప్రొగ్రామ్ మేనేజర్ వంశీ, ఎంపీటీసీ యాదగిరి, కొమ్ము భిక్షపతి, సిర్పంగి వెంకటేశ్, ఆర్గనైజర్లు రాజు, జీవిత పాల్గొన్నారు.

పెరిక కులస్తుల అభివృద్ధికి కృషిచేయాలి



రాజాపేట : న్యూ ఇయర్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పెరిక సంఘం నాయకులు

రాజాపేట : పెరిక కులస్తుల అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఆ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి మల్లేశం, జిల్లా అధ్యక్షుడు మాడిశెట్టి సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పెరిక కుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన అకంతి భాస్కర్, సోమసాని రాజు కుమార్తెలను సన్మానించారు. మండల అధ్యక్షుడు సోమసా ని రాజమల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ బొట్టు అబ్బయ్య, కోట సుధాకర్, వీరేషం, నర్సింహులు, ఎంపీటీసీ రాజు, బా లయ్య, కృష్ణ, భాస్కర్, వీరేషం పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని బ్రాహ్మణపల్లి, నూనెగూడెం, పాచిల్ల గ్రామాల్లో సోమవారం పురిగిరి క్షత్రియ పెరిక సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మారిశెట్టి సత్యనారాయణ, కార్యదర్శి కొరిశెట్టి నర్సింహులు, వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బయ్య, కోట సుధాకర్, బండారు వెంకటేషం, కిషన్, దామోదర్, కృష్ణ, రవి, సత్తయ్య, రాములు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: పురగిరి క్షత్రియ పెరిక సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడిశెట్టి సత్యనారాయణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కొమ్మిరిశెట్టి నర్సింహ, వర్కింగ్ ప్రెసిడెంట్ బొట్టు అబ్బయ్య, కోట సుధాకర్, అధ్యక్షుడు కుంచాల పోశెట్టి, తిప్పని ధశరథ,రాజు, ఈర్ల వెంకటేశం, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

ఆలేరురూరల్ : అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని డీవైఎఫ్‌ఐ పట్టణ కార్యదర్శి భువనగిరి గణేష్, యూత్ కాంగ్రెస్ నాయకుడు లోకేష్ అన్నారు. సోమవారం డీవైఎఫ్‌ఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేర్వేరుగా చేపట్టిన ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా స్థానిక నాయకులను అరెస్టు చేశారు. అరెస్టయిన వా రిలో రాజేష్, ప్రశాంత్, ఉదయ్, కిరణ్, లక్ష్మన్, విక్రమ్, భాస్కర్, జలీల్, జావిద్ పాల్గొన్నారు.

ఘనంగా ఫాతిమా జయంతి

భువనగిరిటౌన్ : పట్టణంలోని ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం భారత దేశ మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో షరీఫ్, అఫ్జల్, జావిద్‌ఖాద్రి, అబేద్‌అలీ, మొయిన్, అఖిల్, ఇబ్రహీం, హమీద్, అమీన్, సలావుద్దీన ముజీబ్, సుజావుద్దీన్, ఇంతియాజ్, అతహర్ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

ఆలేరురూరల్ : ఆలేరు ఎంఈఓగా జంగిటి కృష్ణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఎంఈఓగా విధులు నిర్వహించిన లక్ష్మీనారాయణ ఇటీవల పదవీ విరమమణ పొందడంతో కృష్ణను నియమించారు.

వైకుంతధామం ప్రారంభం

వలిగొండ : మండలంలోని టేకులసోమారం గ్రామంలో నూతనంగా నిర్మించిన వైకుంతధామాన్ని సోమవారం సర్పంచ్ చేగూరి భిక్షపతి ప్రారంభించారు. కార్యక్రమంలో అజుమాలాన్ బాబా,యాదయ్య, దీప, లింగ స్వామి, సాయి కుమార్, సురేందర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రామన్నపేట: మండలకేంద్రానికి చెందిన బొల్ల ముత్తమ్మ ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందింది. సోమవారం మత్స్యకార్మిక సంఘం తరపున రూ.5వేలు , చైర్మన్ కందుల హన్మంత్ రూ.5వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మత్స్యగిరి, అంజమ్మ, పోచమ్మ, ఇస్తారి, మణికంఠ, మహేష్, యాదగిరి పాల్గొన్నారు.

కిష్టయ్యకు నివాళి

రాజాపేట : మండలంలోని బొందుగు గ్రామానికి చెందిన సీపీఐ సీనీయర్ నాయకుడు బండ కిష్టయ్య సోమవారం మృతి చెందాడు. కిష్టయ్య మృతదేహాన్ని సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, నాయకులు రామస్వామి, పోచయ్య, సత్తయ్య, మధు, బాలయ్య, సర్సయ్య, బాలమల్లు, బసవ రాజులు సందర్శించి నివాళులర్పి ంచారు.

'రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న కేంద్రం'

మోత్కూరు : రాజ్యాంగం కల్పించిన హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో మాట్లాడారు. సిబ్సిడీ, ఉచిత బియ్యం పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం మండల నాయకుడు రమేష్, ప్రభాకర్, మెండు శేఖర్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చేనేత సహకార సంఘాలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు

మోత్కూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత సహకార సంఘాలను నిర్వీర్యం చేస్తున్నాయని చేనేత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు కూరపాటి రాములు అన్నారు. సోమవారం మోత్కూరులో నిర్వహించిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చేనేత సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించి కొత్త పాలక వర్గాల ద్వారా వస్త్ర ఉత్పత్తిని పెంచేందుకు కృషి చేయాలన్నారు. వంగరి రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పెండె రాజారాం, పోచం రాజు, మత్స్యగిరి, పరశురాములు, నారాయణ, చిందం చంద్రమౌళి, రేగోటి యాదగిరి, జంగయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని జెడ్పీ హై స్కూల్ విద్యార్థులకు సోమవారం పోలీస్ కళాజాత ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, రోడ్డు ప్రమాదాల నివారణ, గంజాయి, షీ టీమ్స్, డయల్ 100పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకన్న మాట్లాడుతూ పరిశ్రమలు వ్యాపార, వాణిజ్య కేంద్రాల్లో బాలలతో పనులు చేయించొద్దన్నారు. కార్యక్రమంలో ఉపేంద్ర, పట్టాభిసీతారామిరెడ్డి, స్టాలిన్ బాబు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో సోమవారం రాత్రి స్థానిక ఎస్ఐ వంగాల జానకిరాంరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన ఆర్సీలు, డ్రైవింగ్ లైసెన్సులు పరిశీలించారు.

18న వర్క్‌షాప్

వలిగొండ : ఈ నెల 18న వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లా వర్క్‌షాప్‌ను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ అన్నారు. సోమవారం మండలంలోని టేకుల సోమారంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిర్పంగి స్వామి, కల్కురి రాంచంద్రం, దుబ్బ లింగం, దొడ్డి భిక్షపతి, దండం నర్సిరెడ్డి పాల్గొన్నారు.

నేడు గ్రామ సభ

తుర్కపల్లి: మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్దిదారుల ఎంపికకు మంగళవారం గ్రామ సభ నిర్వహించనున్నట్లు తహసీల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న వారు సకాలంలో హాజరు కావాలన్నారు.